

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

సోమవారం 28 జూలై 2025 పేజీలు : 10




## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షా ల వలన ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గర కు వెళ్ళరాదని అదనపు కలెక్టర్ నగేష్ సూచించా రు.ఆదివారం హవేలీఘన్ పూర్ మండలం దూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగి పొర్లుతుంది..రెవిన్యూ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు.వరద ఉధృతి ఉన్న దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు వరదల వలన ప్రజలు చెరువులు దగ్గరకు వెళ్ళరాదని వరద పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చూడాలన్నారు.

## ప్రజాపాలనలో నూతన రేషన్ కార్డులు పంపిణీ

గత 10 సంవత్సరాలలో రేషన్ కార్డులు, ఇండ్లు రాలేదు

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాకు 26వేల కొత్త రేషన్ కార్డులు

ప్లాస్టిక్ కు బదులుగా స్టీల్ సామాగ్రి వాడాలి

ఆరోగ్యవంతమైన హుస్నాబాద్ ను నిర్మించాలి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

మహిళా సంఘాలకు బస్సులను ఇచ్చే బాధ్యత నాది

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





# ఇసుక కష్టాలు!

**ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ట్రిప్పునకు రూ.2500 నుంచి రూ.3,200 వరకు ధర**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆసక్తి చూపని లబ్ధిదారులు

కొర్రీలతో ఇబ్బందుల్లో లబ్ధిదారులు

పేరుకే ఉచిత ఇసుక.. రవాణా ఖర్చులతో భారం తడిసి మోపెడు

మెదక్ జిల్లాకు 9091 ఇండ్లు మంజూరు

496 బేస్‌మెంట్ పూర్తి

కేవలం 24 ఇండ్లకు స్లాబ్‌లు.. గ్రౌండింగ్‌లో 4839

మెదక్

ప్రభుత్వ కొర్రీలు, లబ్ధిదారుల అనాసక్తి వెరసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల్లో పురోగతి కరువైంది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడతలో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు. మొదట మండలానికి ఒక పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. ఆ గ్రామాల్లో నిర్మాణాలు ఇంకా పూర్తికాలేదు. తర్వాత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలోనూ జాప్యం కొనసాగుతోంది. మెదక్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను మూడు కేటగిరీలుగా అధికారులు విభజించారు. - మిగతా2లో

# ప్రజాపాలన లో నూతన రేషన్ కార్డులు పంపిణీ



**గత 10 సంవత్సరాలలో రేషన్ కార్డులు, ఇండ్లు రాలేదు**

**సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాకు 26వేల కొత్త రేషన్ కార్డులు**

**ప్లాస్టిక్ కు బదులుగా స్టీల్ సామాగ్రి వాడాలి**

**ఆరోగ్యవంతమైన హుస్నాబాద్ ను నిర్మించాలి**

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. సంరక్షించాలి**

**మహిళా సంఘాలకు బస్సులను ఇచ్చే బాధ్యత నాది**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, జూలై 27 ( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు, అర్హులైన లబ్ధిదారులందరికీ అందజేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని శుభం గార్డెన్ లో మండలానికి చెందిన నూతన రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 10 సంవత్సరాలనుండి కొత్త రేషన్ కార్డులు రాలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాకు 26 వేల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందన్నారు. హుస్నాబాద్ మండలంలో 1279 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని తెలిపారు. కొత్త రేషన్ కార్డులతో పాటు పాత రేషన్ కార్డులు కలిపిన 1882 మంది విద్యార్థులకు నూతన సభ్యులతో కలిపి 5600 మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున వచ్చేనెల సన్నబియ్యం సరఫరా చేస్తామన్నారు. హుస్నాబాద్ మండలంలో గడిచిన 10 ఇందులో ఒక ఇల్లు రాలేదన్నారు. .రాష్ట్ర ప్రభుత్వం హుస్నాబాద్ మండలానికి 310 ఇండ్లు ఇచ్చిందని అన్నారు. అవుసరమైన వారికీ మళ్ళీ ఇస్తామన్నారు. ఆడబిడ్డల కండ్లలో ఆనందం చూడడానికి 200 ఉచిత కరంట్, సోలార్ యూనిట్, ఇందిరమ్మ క్యాంటిన్, అమ్మ అదర్శ పాఠశాలల కమిటీలు, మహిళా సంఘాలకు బస్సు,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఆరోగ్య సమస్య వస్తే ఆసుపత్రిలో చూపించడానికి హైదరాబాద్ మనిషిని ఏర్పాటు చేశానని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రైవేట్ ఆస్పత్రిలో ఐన ఖర్చులకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ పళ్లెంలో వేడి అన్నం తింటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యాన్మయంగా స్టీల్ సామాన్లను





ప్రోత్సహిస్తున్నామని 13 రకాల స్టీల్ సామానులు గల స్టీల్ బ్యాంక్ ను హుస్నాబాద్ మండలంలో 21 సంఘాలకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఏ పంక్షన్ ఐనా స్టీల్ సామాన్లు వాడి ప్రజల ఆరోగ్యలను కాపాడండి అన్నారు. ప్లాస్టిక్ వాడితే 1 రూపాయి జరిమాన వేస్తామన్నారు. స్టీల్ బ్యాంక్ వాడి ఆరోగ్యావంతమైన హుస్నాబాద్ ను నిర్మించాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం ద్వారా తులసి, జమ, నిమ్మ, మునగ, కరివేపాకు మొక్కలను ప్రతీ ఇంట్లో నాటు కోవాలన్నారు. మహిళా సంఘాలకు బస్సులను ఇచ్చే భాద్యత నాది అని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేయాలి: జిల్లా కలెక్టర్ హైమవతి ఎన్నో సంవత్సరాలనుండి ఎదురుచూపుల తరువాత ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు మంచిగా కట్టుకుంటున్నారని త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సమయం లేకున్న మహిళకు ఆస్తులను అందించాలే ఉద్దేశంతో వచ్చిన మంత్రికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు 8 కోట్ల రూపాయల విలువైన సోలార్ ప్లాంట్ యూనిట్ ప్రొసీడింగ్, 44 లక్షల రూపాయల విలువైన వడ్డీలేని రుణాల చెక్కును, స్టీల్ బ్యాంక్ లను, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీఓ రామ్మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజా, డిఆర్డిఏ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మీది ప్రజా ప్రభుత్వం కాదు.. ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం

**హైదరాబాద్ :** కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు.. ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం అని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే ఇంత భయమైనప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని పాలన చేయవచ్చు కదా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం. మీ కాంగ్రెస్ పాలన చూసి తెలంగాణలో పెళ్లయిన జంటలు పిల్లలను కనడానికి కూడా జంకుతున్నరు. ఇప్పటికే కన్న బిడ్డలను మీ బడులకు పంపడానికి భయపడుతున్నరు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. మీరు మాత్రం ఇవేమీ పట్టనట్టుగా మా భావితరాల భవిష్యత్తును బొంద పెట్టి ‘ఆంధ్ర’ బీజేపీ కాంట్రాక్టర్ సీయం రమేష్ తో కలసి భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తమంటున్నరు! కేవలం మీ నలుగురు అన్నదమ్ముల భవిష్యత్ బాగుంటే చాలా?

## మానకొండూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గోల్డెన్ జూబ్లీ ఉత్సవంలో పూర్వ విద్యార్థుల సంబురాలు**

**మానకొండూర్ :** 50 ఏండ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు ఒకచోట గుమిగుడి వారి చిన్ననాటి మధురస్మృతులను నెమరేసుకున్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో 1975-76 సంవత్సరం పదవ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ముంజంపల్లి ఆత్మీయ సమ్మేళన కార్య క్రమాన్ని నిర్వహించారు. మొదటగా ప్రాంగణానికి చేరుకున్న వారందరూ కలిసి సరస్వతీ ప్రార్థన చేసి, పరిచయాన్ని కార్యక్రమాన్ని చేశారు. నాటి మిత్రులు కొందరు మరణించినందున వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. నాటి మరువలేని మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆపదలో ఉండే వారి కుటుంబాలకు అండగా ఉండాలని, వారిని కాపాడుకునే బాధ్యతను మనమే చేపట్టాలని ప్రతిన భూనారు.

## పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

**పదవి ఉన్న లేకున్నా సేవ చేస్తా**

**మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్.**



**దుబ్బాక/ రాయపోల్ జులై 27 ప్రజా జ్యోతి** పేద ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ అన్నారు. ఆదివారం దుబ్బాక నియోజకవర్గం మిరుదొడి మండల పరిధిలోని అన్ని గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి. వారికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు రాజకీయ ఓనమాలు నేర్పించింది దుబ్బాక నియోజకవర్గం ప్రజలేనని తన గొంతులో ప్రాణం ఉన్నంతవరకు నియోజకవర్గ ప్రజల కోసం సేవ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పదవి ఉన్న లేకున్నా గత 30 సంవత్సరాల నుంచి దుబ్బాక నియోజకవర్గంలో పేద ప్రజల కష్టసుఖాలు పాలుపంచుకొని వారికి సహాయ సహకారాలు అందిస్తూ భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పేద ప్రజలకు సేవ చేస్తే ఎల్లప్పుడు ప్రజల్లో గుర్తింపు ఉంటుందని. పదవులు. వస్తాయి పోతాయి కానీ పేద ప్రజలకు గుండెల్లో దాగి ఉన్నప్పుడే అసలైన నాయకులు గుర్తింపు ఉంటుందన్నారు. నియోజకవర్గంలో పేద ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని. పేదలకు ఇలాంటి ఆపద సంపద వచ్చిన ఫోన్ చేస్తే వారికి సహాయ సహకారం అందిస్తామని సందర్భంగా ఫారుక్ హుస్సేన్ పేర్కొన్నారు.

## ఇసుక కష్టాలు!

-మొదటిపేజీ తరువాయి

సొంత స్థలం ఉన్నవారికి ఎల్-1, సొంత స్థలం లేని వారిని ఎల్-2, ఇల్లు ఉండి దరఖాస్తు చేసుకున్న వారిని ఎల్-3 కింద విభజించారు. ముందుగా సొంత స్థలం ఉన్న పేదలను ఎంపిక చేశారు. ఒక్కో ఇంటిని 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలని ప్రభుత్వం నిబంధనలు విధించింది. నాలుగు విడతల్లో లబ్ధిదారులకు రూ.5 లక్షలు చెల్లించనున్నది. కాగా,ఈ నిబంధనలతో చాలామంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదు. ఎక్కువ మంది కుటుంబ సభ్యులున్న ఉన్న ఫ్యామిలీకి 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టడం అసౌకర్యంగా ఉంటుందని ఆసక్తి చూపడం లేదు.

**జిల్లాకు 9091 ఇండ్లు మంజూరు..**

మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాలకు 9091 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 4839 ఇండ్లు గ్రౌండింగ్ కాగా, 496 ఇండ్లు బేస్‌మెంట్ లెవల్ పూర్తి చేసుకున్నాయి. 95 ఇండ్లు గోడల వరకు పూర్తి కాగా, కేవలం 24 ఇండ్లు మాత్రమే స్లాబ్ లెవల్ పూర్తయ్యాయి. మంజూరైన ఇండ్లలో కనీసం సగం కూడా గ్రౌండింగ్ కాకపోగా, అయిన వాటిలో బేస్‌మెంట్ స్థాయిలోనే ఆగిపోతున్నాయి. బేస్‌మెంట్ లెవల్ వరకు నిర్మించిన వారికి రూ.లక్ష చెల్లించగా, రూఫ్ లెవల్ పూర్తి చేస్తే రూ.1.25 లక్షలు, స్లాబ్ వేస్తే రూ.1.75 లక్షలు, పెయింటింగ్ పూర్తి చేసిన తర్వాత రూ.లక్ష చొప్పున మొత్తం రూ.5 లక్షలను ప్రభుత్వం డబ్బులు చెల్లించనున్నది. పెరిగిన ధరలతో ఇంటి నిర్మాణానికి ఈ డబ్బులు సరిపోవని లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి ముందుకు రావడం లేదు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక కష్టాలు తప్పడం లేదు.

# ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళులు.

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని బొడ్మట్ పల్లి చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారు శాస్త్రవేత్తగా వక్తగా నేటి యువతరానికి ఆయన ఎదుగుదల,ఆయన మాటలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని కొనియాడారు. అంతేకాకుండా దేశానికి శాస్త్ర సాంకేతిక రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. మహనీయుడు దేశానికి అనేక మైనటువంటి సేవలు అందించారు. లక్ష్యం పెట్టుకున్న యువశక్తిని ప్రపంచంలో ఏ శక్తి ఆపలేదన్న ఆయన మాటలు ఆయన కన్న కళలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలాలి రాజేశ్వర్ గౌడ్ , కంకర భరత్ భూషణ్, కంకర బీరప్ప, కొటంగారి శంకరయ్య, కునదొడ్డి



బాలరాజ్, మంగలి యాదగిరి, కంకర మొగులయ్య ,కంకర చెన్నయ్య , అబ్దుల్ అబ్బాస్, దానంపల్లి పోచయ్య, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్

**రాజిరెడ్డి పై అవాక్కులు చవాక్కులు మాట్లాడితే సహించం**

**మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్**

**మాజీ వైస్ ఎంపీపీ మల్లారెడ్డి**

**కొల్చారం (ప్రజాజ్యోతి )** నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పై ప్రోటోకాల్ ఉల్లంగించారని మండల బిఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీపీ వైస్ చైర్మన్ అల్లు మల్లారెడ్డి, నాయకులు గజినీ వెంకట్ గౌడ్ లు తీవ్రంగా ఖండించారు. ఆదివారం మండల కేంద్రం కొల్చారంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశం లో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు ఒక డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసిందా అని ప్రశ్నించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవులు రాజిరెడ్డి సహకారంతో 300 ఇల్లు మంజూరు చేయించుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని స్పష్టం చేశారు. మంజూరైనా లబ్ధిదారులు ఆహ్వానిస్తే వచ్చి కొబ్బరికాయలు కొడుతున్నారు.తప్ప ప్రోటోకాల్ ఎక్కడ ఉల్లంగించారో నిరూపించాలని డిమాండ్ చేశారు. గత రెండు రోజుల క్రితం రైతు జరగగా అక్కడికి విచ్చేసిన ఇంచార్జ్ రాజిరెడ్డి డయాస్ పైకి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేశాడా అది తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. గత పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతోనే రేషన్ కార్డు లేని వారికీ 2 లక్షల రుణమాఫీ జరగలేదని తెలుసుకోకపోవడం బిఆర్ ఎస్ నాయకుల అవివేకమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6




గ్యారంటీలలో గృహ జ్యోతి ద్వారా విద్యుత్తు, 500 గ్యాస్, ఇందిరమ్మ ఇల్లు, రైతుబంధు, రేషన్ కార్డు, రుణమాఫీ వంటిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న తీరు మీ కళ్ళకు కనిపిస్త లేదా అని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని రెండు పర్యాయాలు గద్దెనెక్కిన బిఆర్ఎస్ కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా క్షేత్రం లో గెలుపు ఓటములు సహజమే అయినా గత ఎన్నికలలో ఓటమి చెందిన ప్రజల సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న సెగ్మెంట్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పట్ల మరోసారి బిఆర్ఎస్ నాయకులు అవాక్కులు చవాక్కులు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు మన్నె శ్రీనివాస్, గడ్డమీది నర్సింలు, శివప్ప గారి శ్రీశైలం, నాయకులు చందాపురం మధుసూదన్ రెడ్డి, అది నాగేశ్వర్ రావ్, సాలె లక్ష్మయ్య, ఆగం గౌడ్, నెల్లి రాజు,కుమార్ గౌడ్,అశోక్, సుధాకర్, తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై సోమేశ్వరి.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** వర్షాల నేపథ్యంలో వర్గల్ మండలంలోని ఆయా గ్రామల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సోమేశ్వరి అన్నారు ఆదివారం ఆమె ఓ ప్రకటనలో మాట్లాడుతూ అత్యవసరం ఉంటే తప్ప బయటికి రావొద్దని, జాగ్ర త్తలు పాటించాలని సూచించారు. పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిద ద్రులు అప్రమత్తంగా వ్యవహ రించాలన్నారు. ఏదైనా అత్యవసర సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ లేదా డయాల్



100కి సమాచారం ఇవ్వాల న్నారు. ముఖ్యంగా గ్రామాల్లో యువ కులు పెద్దలు ఎవరు చెరువు కుంటలోళ్ళకి సరదా కోసం ఈతకు వెళ్లొద్దని తెలిపారు. అలాగే కరెంట్ స్తంభాలను, విద్యుత్ వైర్లను, ట్రాన్స్ ఫార్మర్లను తాకకూడదని మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలను దూసుకుని నడవా లని,వ్యవసాయ, తదితర పరిసర ప్రాం తాల్లో విష సర్పాలతో జాగ్రత్తగా ఉం డాలని, పాత గోడలు, పాత ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉంటే ముందస్తు జాగ్రత్తగా ఉండవాల్సిందిగా తెలిపారు.

## నల్ల వాగు ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి



**సిర్గాపూర్ జులై 27(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్) ప్రాజెక్టును ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి ఆదివారం సందర్శించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నల్ల వాగులో ఉన్న నీటిమట్టం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కొనసాగుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు దారం శంకర్ సెట్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, యాదవ్ రెడ్డి కడ్పుల్, రమేష్ చౌహాన్, జిత్తు రెడ్డి, మల్దొడ్డి తుకారాం, విఠల్, రవి పాటిల్ మాజీ సర్పంచ్, జైరాజ్, శ్యామ్ ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు, ముజామ్మిల్, వీరచారి, తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ ప్రధాన రోడ్డుపై గుంతలు వాహన దారులకు ఇబ్బంది



**సిర్గాపూర్ జులై 27(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పట్టణంలోని ప్రధాన రోడ్డుపై గుంతలు పడడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. స్థానిక ఎస్సార్ పెట్రోల్ పంపు నుంచి ఎంపీడీఓ కార్యాలయం వెళ్లే రోడ్డులో మోకాలి లోతు గుంతలు పడ్డాయి. గత నాలుగు రోజుల నుంచి కురిసిన భారీ వర్షానికి గుంతల్లో నీళ్లు చేరి చెరువులను తలిపిస్తున్నాయి. నిత్యం వందలాది వాహనాలు వెళ్లే ఈ రోడ్డులో గుంతలు పూడ్చి రోడ్డును మరమ్మతు చేయ్యాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల బిల్లులు మంజూరు చేస్త.



**ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**కల్హే ర్ /నారాయణఖేడ్, జూలై 27. ఽప్రజా జ్యోతి.ఽ** అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల బిల్లులు మంజూరు చేస్తానని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన స్వగృహంలో జర్నలిస్టులు కలసి ఇండ్ల బిల్లుల మంజూరుపై వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ. .నిజాన్ని నిర్భయంగా రాస్తే సంతోషించే వ్యక్తిని నేనే, అవినీతిని బయటపెట్టడంలో భయపడాల్సిన అవసరం లేదన్నారు. లేబర్ ఆఫీసర్ గిరిరాజు అవినీతిని వెలికితీసిన జర్నలిస్టును అభినందించారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపూర్ చౌరస్తాలో నిర్మించుకున్న లేదా నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సంబంధించి అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల బిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు పాల్గొన్నారు.

# సోలార్ వైర్ కట్ చేసి దొంగతనానికి పాల్పడ్డ దుండగులు

**బీరువా పగులగొట్టి 50,వేలు చోరీ**

**దొంగతనం పై అనుమానం చోరీ చేసింది**

**సన్నిహితులా....... ఇతరులా.?**

**ఫింగర్ ప్రింట్స్ సేకరించిన క్లూస్ టీం**



**కొల్చారం జులై 27:( ప్రజాజ్యోతి )** సోలార్ వైర్ కట్ చేసి ఇంట్లో దొంగతనానికి పాల్పడి గుర్తు తెలియని దుండగులు నగదును ఎత్తుకెళ్లారు. ఈ ఘటన మండల కేంద్ర మైన కొల్చారంలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోలాచాల కృష్ణ శర్మ కొల్చారంలో నివాసముండగా తన సోదరుడు గ్రామా పురోహితులు శ్రీనివాస శర్మ, ఉపాధ్యాయుడు వృత్తి రీత్యా హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. కాగా శని ఆదివారాలలో ఇంటికి వచ్చి వెళు తుంటాడు. అయితే తమ్ముడు కృష్ణ శర్మ శనివారం రాత్రి మెదక్ వెళ్ళి తిరిగి ఇంటికి ఒంటి గంట ప్రాంతంలో ఇంటికి చేరుకోగా అదే సమయం లో రాత్రి పెట్రోలింగ్ కు వెళ్లిన పోలీసులు కృష్ణ శర్మ తో మాట్లాడి వెళ్లినట్టు తెలిపారు.అంతకు ముందే ఇదే అదనుగా భావించిన దుండగులు అన్న శ్రీనివాస్ శర్మ ఇంటికి గేటు వద్ద వేసిన తాళం పగుల కొట్టి, గేటు పై ఉన్న సోలార్ వైర్ కట్ చేసి ఇంట్లోకి ప్రవేశించారు. ప్రధాన ద్వారం తాళాలు పగలగొట్టి బెడ్ రూమ్ లో ఉన్న బీరువాను ధ్వంసం చేసి బుక్స్ బట్టలు చిందరవందరగా పడవేసి బీరువా లో ఉన్న 50 వేల రూపాయల నగదు ను దొంగిలించినట్లు తెలిపారు. ప్రహరీ గోడ పైన సోలార్ వైర్లను కట్ చేసి అటు వైపు నుండి పరారయ్యారని వివరించారు.అయితే పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో దొంగతనం జరుగడంతో ప్రజలు బయ బ్రాంతులకు గురవుతున్నారు. తమ్ముడు కృష్ణ శర్మ మెదక్ వెళ్లిన విషయం సన్నిహితులకు తప్పా ఇతర ప్రాంత దొంగలకు తెలియదు కదా అనే కోణంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై పోలీస్ స్టేషన్లో శ్రీనివాస్ శర్మ ఫిర్యాదు చేశారు. వెంటనే క్లూస్ టీం వచ్చి దొంగతనం జరిగిన స్థలాన్ని పరిశీలించి ఫింగర్ ప్రింట్స్ సేకరించినట్లు వెల్లడించారు.ఈ మేరకు ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ (ప్రజాజ్యోతి), 27 జూలై :** భారీ వర్షా ల వలన ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గర కు వెళ్ళరాదని అదనపు కలెక్టర్ నగేష్ సూచించా రు.ఆదివారం హవేలీఘన్ పూర్ మండలం దూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగి పొర్లుతుంది..రెవిన్యూ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు.వరద ఉధృతి ఉన్న దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు వరదల వలన ప్రజలు చెరువులు దగ్గరకు వెళ్ళరాదని వరద పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చూడాలన్నారు.ప్రస్తుతం దూప్ సింగ్ తండాకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**రాయపోల్ జులై 27 ప్రజా జ్యోతి** రాయపోల్ మండల బిఆర్ఎస్ నాయకులు గల్వ జీవన్ రెడ్డి తమ్ముడు సత్తిరెడ్డి గత నాలుగు రోజుల క్రితం నర్సింగ్ మండలం వల్లూరు వద్ద లారీ ఢీకొని మృతి చెందాడు. కాగా ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్ పర్సన్ భక్తి వెంకటయ్య తో కలిసి ఆదివారం రాయపోల్ మండల కేంద్రానికి వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చిన్న వయసులో బాధాకరమని ఆయన విచారణ వ్యక్తం చేశారు. తన కూతురు రెండు సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు సత్తిరెడ్డి మృతి చెందిన కుటుంబ సభ్యులను తీవ్రంగా కలిసివేసిందని విచారణ వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తమ్ము ఎల్లప్పుడూ అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అలాగే మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌరీ గారి పరశురాములు తల్లి ఇటీవల మృతి చెందారు బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పరుశరాములు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆపదలో ఉన్న కార్యకర్తలను తాను ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్. మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి. టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు గల్వ దయాకర్ రెడ్డి. రాష్ట్ర యువజన నాయకులు ఇప్ప దయాకర్. నాయకులు రంగారెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి. మహమ్మద్ ఇక్బాల్. లక్ష్మారెడ్డి. రాజిరెడ్డి. యాదవ రెడ్డి రాజు తదితరులు ఉన్నారు.

## కేజీవీల్తో ట్రాక్టర్లు తిప్పొద్దు

**ఎస్సై సోమేశ్వరి.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కేజీవీల్స్ అమర్చిన ట్రాక్టర్లను రోడ్డుపై నడి పితే చర్యలు తప్పవని ఎస్ఐ సోమేశ్వరి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేజీవీల్స్ వల్ల రోడ్లు ధ్వంసమవు తున్నాయన్నారు. ట్రాక్టర్ డ్రైవర్, యజమానులు పోలీసుల సూచనలను విధిగా పాటించాలని చెప్పారు. వ్యవసాయ పనులు ఉంటే కేజీవీల్ను పొలం వద్దకు వెళ్ళి అక్కడే అమర్చుకోవాలని సూచించారు.

## కరెంట్తో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.

**విద్యుత్ శాఖ ఎ.ఈ సిద్దిరాజు.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడం, ఈదురు గాలులు వీస్తున్నందున కరెంట్ విషయంలో రైతులు, విద్యుత్తు వినియోగదారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఏ.ఈ సిద్ధిరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలం లో ఆయా గ్రామాల్లోని ఇళ్ళల్లో, పొలాల వద్ద కరెంట్ పరికరాలను తడిచేతితో తాకరాదన్నారు. అలాగే కరెంట్ పోల్స్ను ఎవరూ ముట్టుకోవద్దని, ఎక్కడైనా కరెంట్ తీగలు తెగిపడితే వెంటనే ఆ ప్రాంతంలోని ఆఫీస్, లైన్మెన్, ఏఈలకు సమాచారం అందించాలన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలక్ట్రిసిటీ అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఘనంగా నల్ల పోచమ్మ తల్లి విగ్ర ప్రతిష్ట



**రాయపోల్ జులై 27 ప్రజా జ్యోతి.** రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెం గారి మాధవరెడ్డి పాల్గొని అమ్మవారిని. దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు. మరియు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా కొత్తపల్లి రెడ్డి సంఘం వారు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుట్టెంగారి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతో ఉందన్నారు. కొత్తపల్లి గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట చేయడం పట్ల అభినందించారు. వర్షాలు సమృద్ధి కృషి బాగా పంటలు కొన్ని ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షులు ఇలిటం నితీష్ రెడ్డి. రెడ్డి జాగృతి సిద్దిపేట జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి. గజ్వేల్ నియోజకవర్గం రెడ్డి జాగృతి ఇంచార్జ్ మేదిని బాలకృష్ణారెడ్డి కొత్తపల్లి గ్రామ రెడ్డి సంఘం నాయకులు మల్ల రెడ్డి అంజిరెడ్డి మహేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు నల్ల పోచమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు

డి ఆర్ ఓ భుజంగరావు



**మెదక్ (ప్రజాజ్యోతి), 27 జూలై :** గ్రామ పాలన అధికారి , లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు డిఆర్ఓ భుజంగరావు తెలిపారు.పటిష్ట బందోబస్తు నడుమ పరీక్షకు సంబంధించిన మెటీరియల్ జేఎన్టీయూ హైదరాబాద్ కు తరలించడం జరిగింది. ఆదివారం గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం మెదక్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షా సెంటర్ ను డి ఆర్ వో భుజంగరావు, మెదక్ ఆర్డీవో రమాదేవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్, సర్వే ల్యాండ్ ఏ.డి, సంబంధిత పోలీస్ యంత్రాంగం తో కలిసి డిఆర్ఓ భుజంగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి , లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని,పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించామని. అభ్యర్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామన్నారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 73 మంది అభ్యర్థులకు గాను, 63 మంది హాజరయ్యారని, 10 మంది గైర్హాజరు అయినట్లు డిఆర్ఓ భుజంగరావు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన పరీక్షకు113 మంది అభ్యర్థులకు గాను 105 మంది హాజరయ్యారని,08 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు . లైసెన్సెడ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించామని అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు తో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్ష ను సజావుగా జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల మెటీరియల్ను పటిష్ట బందోబస్తు నడుమ హైదరాబాద్ జెఎన్టుకు తరలించడం జరిగిందని ఆయన వివరించారు.

# ఆగస్టు 3న హుస్నాబాద్ లో చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహాక సభ.



**చిన్నకోడూరు ప్రజా జ్యోతి 27** చిన్నకోడూర్ మండల కేంద్రం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ లన్ని తక్షణమే పెంచాలి. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్క పల్లి రాజు మాదిగ - కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం ఆగష్టు 3న హుస్నాబాద్ సిద్దిపేట నియోజకవర్గంల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహసభను నిర్వహిస్తున్నామని సిద్దిపేట జిల్లాఅధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ, అన్నారు. చిన్నకోడుర్ పెద్దమ్మ గుడి హాల్ లో మరియు చేయూత పెన్షన్ దారుల సదస్సు చిన్న కోడూరు మండల అధ్యక్షులు మల్లిమారి రంగరాజ్యంమాదిగ మాదిగ, అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముక్కపల్లి రాజు మాదిగ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ " ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు.అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం,వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు.అదే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు.అన్ని రకాల చేయూత పెన్షన్ లను పెంచాలని డిమాండ్ తో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 3న హుస్నాబాద్ , సిద్దిపేట నియోజకవర్గం చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని దానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు పాల్గొంటారని అన్నారు.కావున ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు మండల ఉపాధ్యక్షులు గాజుల ఆనందం , మండల ప్రధాన కార్యదర్శి జంగాపల్లి రాజు ఎంఎస్పి ఉపాధ్యక్షులు మాంకాల అశోక్ ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య సలహాదారులు ఎర్ర మురళి, నాయకులు మేరోజు శ్రీనివాస్ చారి వట్టిపల్లి సురేష్ గౌడ్, కంకటి సాయిలు గౌడ్, నాంపల్లి , ఆరుట్ల మల్లేశం, పంపరి లక్ష్మణ్, కొన్ని రోజుల మల్లేశం మెట్ట నరసయ్య శ్రీధర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. మల్లిమారి రంగరాజ్యంమాదిగ చిన్నకోడుర్ అధ్యక్షులు

## రంగనాయక సాగర్ జనసంద్రం రన్ ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు



**ప్రజా జ్యోతి చిన్నకోడూరు 27** చిన్నకోడూరు మండలం చంద్రాపూర్ రంగనాయక సాగర్ రిజర్వాయర్ కట్టపై ఆదివార నిర్వహించిన హాఫ్ మారథాన్ ఉత్తేజాన్ని నింపింది సిద్దిపేట రన్ ఆఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హాఫ్ మరదల్ మూడోవ ఎడిషన్ అన్ని వయసుల వారిని ఉరక లెక్కించింది పై 5.10 21 కిలోమీటర్ విభాగంలో నిర్వహించిన పరుగు పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన వారు ఆసక్తిగా పాల్గొన్నారు ఎంపీ రఘునందన్ రావు జెండా ఊపి పరుగును ప్రారంభించారు 3000 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 32 మంది పాల్గొన్నారు 3200 మంది పాల్గొన్నారు ఈ పరుగులో గెలుపొందిన విజేతలకు నగదు అందజేశారు రన్ చేసిన వారందరికీ మెడల్స్ అందజేశారు

## కోహెడ పద్మశాలీ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక



**కోహెడ, జూలై 27(ప్రజా జ్యోతి)** కోహెడ గ్రామంలో పద్మశాలీ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా వేముల రమేష్, ఉపాధ్యక్షుడిగా గోరిట్యాల వేణుగోపాల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా అర్షనపల్లి జయకృష్ణ, సహాయ కార్యదర్శిగా మామిడాల కిరణ్, కోశాధికారిగా గోవిందు రమేష్ ఎంపికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా వేముల శ్రీనివాస్, గోవిందు రవిచందర్, చేరాల మనోహర్, గోవిందు సునీల్, మాటేటి వేణు, వలుస రాజ్ కుమార్ ఎంపికయ్యారు. ఈ కమిటీ ఎన్నికలకు పద్మశాలీ కులానికి చెందిన 65 మంది హాజరయ్యారు. సంఘ అభివృద్ధి, సామాజిక సేవలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు నూతన కమిటీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

## వడ్డీతో కలిసి రూ.22 కోట్లు అప్పు చెల్లించినా.. చంపుతామంటున్నారు!

**అప్పు చెల్లించినా చంపుతామని బెదిరిస్తున్నారు**

**మోకిల పీఎస్‌లో బాధితుడి ఫిర్యాదు**

**హైదరాబాద్:** తీసుకున్న అప్పు వడ్డీతో సహా చెల్లించినప్పటికీ తన భూమిని రిజిస్ట్రేషన్ చేయకపోగా చంపుతామంటూ బెదిరిస్తున్నారని ఓ వ్యక్తి శనివారం మోకిల పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మోకిలకు చెందిన ఫరీద్ కుటుంబ అవసరాల నిమిత్తం 2021లో తన భూమిని హైదరాబాద్‌కి చెందిన సునీల్ కుమార్‌అహుజా, అశీ అహుజాలకు రిజిస్ట్రేషన్(తాకట్టు) చేసి, రూ.17 కోట్లు అప్పుగా తీసుకున్నాడు. 2022 డిసెంబర్‌లో వడ్డీతో కలిసి రూ.22 కోట్లు చెల్లించాడు. అనంతరం భూమిని తిరిగి రిజిస్ట్రేషన్ చేయాలని కోరగా కాలయాపన చేస్తూ వచ్చారు. కాగా మొదటి నుంచి ఫరీద్ భూమి కబ్జాలో ఉన్నాడు. ఈ క్రమంలో శుక్రవారం సునీల్, అశీష్ భూమి వద్దకు చేరుకుని అతనితో గొడవ పడ్డారు. ఫొటోలు, వీడియోలు తీస్తూ చంపేస్తామని బెదిరించారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.